మ॥ ఫలవృక్షమ్మును బోలెనేనరుని సర్వప్రాణులుఞ్జేరియూ
పాలయుస్వాదులమోదపూర్ణులను జేయు, న్వీరుఁ డవ్వాఁడు బా
హుల బల్మిన్నను మించి యెల్లరను వాఁడొందున్మహీజాని యీ
యిలఁగీర్తి, న్వడిమేను స్వర్గసుఖము, స్థానుండ విపట్టునన్. (28)

క॥ బీరమువీడిననౌదుప్ర
భూరమణుని జీవితాశఁ బొడువనివానిం
జోరుడందురు, సద్వ్యా
హారముఁ గొనవీవనాయు వౌషధమువలెన్. (29)

ఉ॥ చెందరు సింధురాజుపయిఁ జెల్మిజనుల్బల హానిఁగోరుచుం
గొందల మున్నవారు, గనుఁగొంచును నీబల ముద్యమింతుక
స్పంగము మైత్రిముం జలిపి వారలతో గిరిదుర్గమందుగీ
డొందిన యప్పుడే పగతుఁ డోరిచి సంజయ! సార్థనామతన్. (30)

శా॥ సంపాదింపుము నీదుబాల్యమున సజ్జ్ఞానుండు వృద్ధుండనె
న్నంపన్నుండగు నీడు వెండియును గృచ్ఛం బెంతయో చెంది మ్రుఁ
సంపూర్ణాశఁ దలంచు చాపచనమున్గాక్షించుటన్నిజయం
బింపా సారెకు హెచ్చరించుట నిను న్హాళ్ప్టుల్వురు ల్వేవనికిన్. (31)

మ॥ గెలుపైన, న్నయవర్తివానికగు (శ్రీకీర్తుల్ధ్రు)వంబబ్బిన
గ్గలుముల్లేబరమైన పెద్దలదె భాగ్యమ్మంచు లెమ్మాజికె
చ్చిలుభర్త్రాత్మజ హత్యనెవ్వ, మృతి హెచ్చే దీనికిన్నె సము
జ్జ్వలమందుం గులమందుఁ బుట్టితిఁ బతింబ్రాపించితినీవ్వరునిన్ (32)

మ॥ మునుగన్నాఁ డవనర్ఘ మాల్యవసనమ్ముల్దాల్చి యిూపొందున
న్ననుఁగుం జేడెలనడ్మ, నిప్పుడతి దైన్య, న్సంజయా! నన్గటుం
బిసి నత్యంతకృశాంగుల న్గనుచు జీవింపన్ఫలం బేమి యా
జనులన్సేవకుల న్పుగోహితుల నస్మత్త్యక్తుల న్గానమిన్. (33)

మ॥ భరణంబున్మన నేలనీవు గనవే భార్యాస్వతు స్త్రీసా
దరునిష్ఠున్మనుబోలె, నాహృదయసంతాపం బెటుల్గాయు భూ
సురునర్ధనియింప కంపిమననే క్షుదోగ్రత్తరమ్ము హృదీ
శ్వరుఁడున్నేమును విప్రువిప్పితిమొ, సేవ్యత్వంబె మాకెప్పుడున్. (34)

ఆ॥ గీ॥ ఒరునిబాగడియొఱుఁగ మొరుఁజేరిమునసల
సినవిడిచెదనుసుఖు, మనుపుమన్ము
న్మృతులఁ దేపవగుచు నెనయింపుపరఁ గాపు
దిక్కుమాలినమము, నుక్కడఁపక. (35)

సీ॥ పగఱనెల్లనుమనఁదగ, వొక్కపగతునే
కడఁపిన నసమగు నమరవిభుఁడు
వృత్రుగెల్చుటనె మహేంద్రుఁడయ్యెను,
బేరువాడిపిలువు కయ్యమూడరిపుల
సన్నద్ధులఁ బ్రసిద్ధుఁ జంపియశస్వివి,
గమ్మపుడేనతు గ్లానివార
లవుదురు, విడిమేనియూస,
పోరద్దక్షుహీనులౌనర్తు సమృద్ధిమంతు

తే॥ గీ॥ హతుఁడుచెందును సురలోకమందు సుగము
వైరివశుఁడైన నిలుపరు ప్రాణములను
రాజ్యమునురత్నముల, నమరపదమమృత
మట్టిరాజ్యము పరులపాలయ్యెఁ, బడుము. (36)

సీ॥ చిచ్చుఱపిడుగట్లు చెలఁగి శత్రులపయిఁ
గనకుందుఁగాత నిన్గన్న కడుప
పొంగుశత్రులకును బొక్కుమాబోట్లకు
నడుము శౌవీరకన్యలమునువలె

